విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 30 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రజల మనిషి సీపీఐ అభ్యర్థి కోటేశ్వరరావును గెలిపించండి

విజయవాడ పశ్చిమ సీపీఐ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన రోడ్ షోలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక కార్మిక నాయకుడు, ప్రజల మనిషి అయిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు ఈ ఎన్నికల్లో గెలిపంచాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, సీపీఎం పార్టీలు బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, విజయవాడ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్ విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఒన్‌టౌన్ పంజా సెంటర్‌లో రోడ్ షో ప్రారంభం సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 1952 సార్వత్రిక ఎన్నికల్లో నుంచి అనేక మంది సీపీఐ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించారని చెప్పారు. ప్రస్తుతం సీపీఐ విజయవాడ నగర కార్యదర్శిగా ఉండి నిత్యం ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తున్నారన్నారు. సామాన్య కార్యకర్తగా ప్రజల మధ్య ఉండే కోటేశ్వరరావు గెలిపిస్తే చట్ట సభల్లో ప్రజాగొంతుక వినిపిస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావుకు

-మిగతా 2 లో ...

లీడర్.. క్యాడర్..

నాన్‌లోకల్!

- టీడీపీ, జనసేనపై నమ్మకం లేక సొంత మనుషులను రంగంలోకి దింపిన సుజనా
- తన కంపెనీల్లో పనిచేసే 60 మందితో ప్రత్యేక కార్యాచరణ అమలు
- మూడు బృందాలుగా ఏర్పాటు..
- ఒక బృందం ప్రచారంలో.. మరొక బృందం సర్వే కోసం..
- మరో బృందంతో స్థానిక నాయకులపై నిఘా
- ఆయా బృందాల బాధ్యతలకు అనుగుణంగా ఎక్కడికక్కడే బస

ముఠా కార్మికుల పేరుతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రమాణం చేయిస్తున్న జలీల్‌ఖాన్

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థితోపాటు క్యాడర్ కూడా నాన్ లోకల్ వారే క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. వరుసగా జరుగుతున్న పరిణామాలతో స్థానిక టీడీపీ, జనసేన నాయకులపై నమ్మకం కోల్పోయిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి తన సొంత మనుషులను రంగంలోకి దించారు. తన కంపెనీల్లో పనిచేసే సుమారు 60 మందిని విజయవాడ తీసుకొచ్చారు. ఎన్నికల పోలింగ్‌కు గడువు సమీపిస్తుండటంతో ఇక దేనికీ స్థానిక నాయకులపై ఆధారపడకుండా అంతా తన సొంత మనుషులతో పని చేయించుకునేందుకు కార్యాచరణ రూపొందించినట్లు సమాచారం. తన మనుషులను ఒక్కో బృందంలో 20 మందికి తగ్గకుండా మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. వీరిలో ఒక బృందం నిడమానూరులోని సుజనా చౌదరి ఇంటి వద్దే ఉంటూ

-మిగతా 2 లో ...

ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

విశాలాంధ్ర-మచిలీపట్నం : మతతత్వంతో, దేశంలో మత ద్వేషాలు నింపాలని మోదీ ప్రభుత్వం చూస్తోందని అ ప్రభుత్వాన్ని వెంటనే గద్దెదించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ మతిన్ ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం వామపక్షాలతో నగరంలో తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది ఇండియా కూటమినేనని మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అలాగే అసెంబ్లీ అభ్యర్థికి ఒక ఓటు, పార్లమెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న గోళ్ల కృష్ణకు ఒక ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణ్‌రావు, మహిళా నాయకురాలు మోదుమూడి అరుణకుమారి, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, బోరా సుబ్రహ్మణ్యం, సిహెచ్ రాజేష్, ఎండి యూనస్, కాంగ్రెస్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్, నల్ల బ్రోలుకుమారి, రజియా సుల్తానా, గులాబ్ హైదర్, తదితరులు పాల్గొన్నారు.

మెల్లెంపూడిలో సీపీఐ, సీపీఎం నాయకుల ఎన్నికల ప్రచారం - 8

అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలి-8

కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు-4

సంక్షేమం కొనసాగాలంటే

వైసీపీకి ఓటేయండి

-సీఎం జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-పొన్నూరు: రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమపాలన కొనసాగా లంటే వైసీపీకి ఓటు వేయాలని, పొరపాటున తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు ముగింపు పలికినట్టేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పొన్నూరు ఐలాండ్ సెంటర్లో సోమవారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా వచ్చిన ఆయన జీబీసీ రోడ్ లోని సజ్జ కళ్యాణ మండపం వద్ద నుండి బస్సు ర్యాలీ ద్వారా సభ స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాల్లో జరిగే ఎన్నికలను కురుక్షేత్ర యుద్ధంతో పోల్చారు. అటుపక్క ఉన్నది కౌరవ సమూహమని గతంలో ఎన్నడూ సంక్షేమ చేసిన దాఖలాలు లేని చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, బిజెపి కలిసి కూటమిగా ఏర్పడి వారితో పాటు కొన్ని మీడియా ఛానల్స్‌తో మీ బిడ్డ యుద్ధం చేస్తున్నాడు. మీ బిడ్డకు తోడు ఎవరంటే మీరు ఆ దేవుని చల్లని దీవెనలు అని ఆయన పేర్కొన్నారు. జరుగుతున్న ఎన్నికలు ఎమ్మెల్యేలు, ఎంపీలకు కాదు ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్లలోఇంటింటి అభివృద్ధికి పేదల సంక్షేమానికి ఎన్నికలని ఆయన పేర్కొన్నారు.

విశాలాంధ్ర కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాలు। మంగళవారం । 30 । ఏప్రిల్। 2024

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల మనిషి సీపీఐ అభ్యర్థి కోటేశ్వరరావును గెలిపించండి

'కంకి-కొడవలి' గుర్తుపై ఓట్లు వేసి గెలిపంచాలని కోరారు. ఎన్నికలప్పుడు పారాసూట్‌లో ఊడిపడి ఓట్లు అడిగే వారిని కాకుండా నిత్యం మీ మధ్య ఉండే కోటేశ్వరరావు పట్టం కట్టాలని కోరారు. రాజకీయ వ్యాపారం చేసే సుజనాచౌదరి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే చైతన్యవంతమైన విజయవాడ నగరం కూడా అమ్ముడుపోయిందనే చెడ్డ పేరు వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యం జరిగితే ప్రధాని మోదీగాని, హెూం మంత్రి అమిత్‌షా గాని వెళ్లి బాధితులను పరామర్శించలేదన్నారు. బీజేపీకి స్వప్రయోజనాలు , రాజకీయ స్వార్థం తప్ప ప్రజల రక్షణ, వారి బాగోగులు పట్టవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకమిటీ కన్వీనర్ దోనేపూడి శంకర్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, అప్పురబోతు రాము, కొట్టు రమణారావు, సీపీఎం నాయకులు బోయ సత్యబాబు, గాదె బాలిరెడ్డి, మహిళా సమాఖ్య నాయకులు, విద్యార్థి యువజన సమాఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అడుగడుగునా ప్రజల నీరాజనాలు:

ఇండియా కూటమి అభ్యర్థులు వల్లూరు భార్గవ్, జి.కోటేశ్వరరావుల విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోకు విశేష స్పందన లభించింది. రోడ్డు షో జరిగిన రహదారికి ఇరువైపులా ప్రజలు నిలబడి నాయకులకు స్వాగతం పలికారు. ప్రజలకు చేతులెత్తి నమస్కరిస్తూ ముందుకు సాగుతున్న కోటేశ్వరరావుకు చేతులూపుతూ నీరాజనాలు పలికారు. డాబాలపై నిలబడి, షాపుల ముందు నిలుచుని, చిరువ్యాపారులు ఎదురొచ్చి నాయకులను పలుకరించారు. ఎర్రచీరలు ధరించిన మహిళా సమాఖ్య నాయకులు, రెడ్ షర్ట్ వాలంటీర్లు రెండు వరుసలుగా క్రమపద్ధతిలో నడుస్తూ నగర వాసులను ఆకర్షించారు. ముందుగా ప్రజానాట్య మండలి రాష్ట్ర కోశాధికారి ఆర్.పిచ్చయ్య, రాష్ట్ర నాయకులు షేక్.నజీర్, శర్మ ఎన్నికల ప్రచార గీతాలు ఆలపించారు. ఆటోల ద్వారా కార్యకర్తలు చేసిన మైక్ ప్రచారం ఆకట్టుకుంది. పంజా సెంటర్ వద్ద ప్రారంబమైన రోడ్ షో గణపతిరావు వీధి, కోమలావిలాస్ సెంటర్,లెనిన్ భవన్, సామారంగ్ చౌక్ మీదుగా కాళేశ్వరరావు మార్కెట్ కూడలి వరకు సాగింది.

లీడర్.. క్యాడర్.. నాన్‌లోకల్!

ఆయనతోపాటు కుటుంబ సభ్యులు పాల్గొనే ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది. మరో బృందం డివిజన్ల వారీగా సర్వే చేసి ఎప్పటికప్పుడు తమ అభ్యర్థికి నివేదిక అందిస్తుంది. ఈ బృందానికి పటమటలోని ఓ హెూటల్లో బస ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఇక మూడో బృందానికి అత్యంత కీలకమైన స్థానిక నాయకులపై డివిజన్ల వారీగా నిఘా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ఈ బృందానికి ఏకంగా వన్‌టౌన్‌లోని ఓ ప్రముఖ ఎలక్ట్రికల్ వ్యాపారి బంగ్లాలోనే బస కల్పించినట్లు తెలిసింది. ఈ బృందం 24 గంటలు స్థానికంగా తిరుగుతూ డివిజన్ల వారీగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల కదలికలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఎవరెవరు ఎప్పుడు ఎవరిని కలుస్తున్నారు... ఎటువంటి కార్యకలాపాలు సాగిస్తున్నారు... వారి నమ్మవచ్చా... నమ్మితే ఎటువంటి బాధ్యతలు అప్పగించవచ్చు... పార్టీలో చేరికల్లో వాస్తవం ఎంత... డబ్బుల కోసం పార్టీలో చేరుతున్నారా... అనే వివరాలను గుట్టుగా సేకరిస్తున్నట్లు తెలిసింది.

అనుమానించవద్దనే ప్రమాణాలు !

సుజనా చౌదరి తన సొంత మనుషులతో నిఘా పెట్టారని తెలిసి ఇప్పటి వరకు హడావుడి చేస్తున్న నాయకులు ఆత్మరక్షణలో పడినట్లు తెలిసింది. తాము చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని నిరూపించుకునేందుకు ప్రమాణాలకు తెరలేపినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆదివారం ముఠాకార్మికుల పేరుతో ఏర్పాటుచేసి సమావేశంలో ఏకంగా 'మేం దైవసాక్షిగా, అమ్మోరు సాక్షిగా, సుజనా చౌదరి గారికి కమలం గుర్తుపై ఓటువేసి.. మా పేటల్లో మేమే సైనికుల్లా కష్టపడి బంధువులు, తెలిసిన వారితో ఓటు వేయిస్తాం..' అని ప్రమాణం చేయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇటువంటి సంస్కృతి ఇక్కడ లేదని, కేవలం తమను అనుమానించవద్దనే సందేశం ఇవ్వడం కోసమే ఈ ప్రమాణాలను చేశారని ప్రచారం జరుగుతోంది. ఈ నేత్యంలో లీడర్, క్యాడర్ అంతా నాన్‌లోకల్ హవా నడుస్తోందని, ఇక లోకల్ నాయకులకు పెద్దగా ప్రాధాన్యత ఉండదని తెలుస్తోంది. తమ బృందాల సూచన మేరకు సుజనా చౌదరి రానున్న రోజుల్లో అన్ని ఏర్పాట్లు చేసుకుంటారని నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో ప్రత్యేక ప్రయోజనాలు ఆశించి తమకు ఇష్టం లేకపోయినా బీజేపీ కోసం పనిచేస్తున్నవారి పరిస్థితి ఇంటి కూటికి, బంతికూటికి చెడిన చందంగా మారుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

రైల్వే ఉద్యోగులకు 'మ్యాన్ ఆఫ్ ది మంత్' సేఫ్టీ అవార్డులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విధి నిర్వహణలో అప్రమత్తతో ఉంటూ రాబోతున్న ప్రమాదాన్ని తక్షణం గుర్తించి సకాలంలో చర్యలు తీసుకున్న విజయవాడ డివిజన్‌లోని నలుగురు ఉద్యోగులకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డులను జీఎం అరుణ్‌కుమార్ జైన్ అందజేశారు. రైల్ నిలయం నుండి ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్-ఆరు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్ఎంలు) కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.జీఎం భద్రత, సమయపాలన,సరుకు రవాణా లోడింగ్ పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా భద్రతపై దృష్టిని మరింత మెరుగుపరచడానికి ఫీల్డ్ సిబ్బందితో మరింత పరస్పర చర్య చేయాలని అధికారులను ఆదేశించారు. రైలు సర్వీసుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు. "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డు పొందిన వారిలో మెకానికల్ విభాగంలో పని చేస్తున్న ఎస్.శ్రీనివాసరావు గత నెల 18న విధుల్లో ఉండగా రైలు నెం.18045 ఈస్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక కోచ్ నుండి హాట్ యాక్సిల్ బాక్స్ నుండి సౌండ్ ఒక రకంగా వస్తుండటం గమనించి అధికారులకు సమాచారం అందించగా వెంటనే స్పందించి రాజమండ్రిలో కోచ్‌ను వేరు చేశారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారిని విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ అభినందించారు.

న్యాయమూర్తులకు వీడ్కోలు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నేడు బదిలీపై పాలకొల్లు వెళ్తున్న మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి షేక్ జియావుద్దీన్‌కు వీడ్కోలు చెప్తూ మచిలీపట్నం పోక్సో కోర్టుకు బదిలీపై వచ్చిన న్యాయమూర్తి గాజుల వెంకటేశ్వర్లుకు స్వాగత సభను మచిలీపట్నం న్యాయవాద సంఘ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి సిద్ధినేనిసత్యసాయి బాబు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తొలుతగా అధ్యక్షులు స్వాగతోపన్యాసంలో బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి సేవలను కొనియాడారు. సీనియర్ న్యాయవాదులు ఏ సత్యనారాయణ, జఫరుల్లా, పరసా మధుసూదన రావు, జితేంద్ర తదితరులు మాట్లాడుతూ జియావుద్దీన్ ఎంతో సహనంతో ఇరు న్యాయవాదుల వాదనలు వింటూ ఎవరికి ఇబ్బంది కలగని రీతిలో వ్యవహరిస్తూ న్యాయపరమైన తీర్పులను వెలువరించారన్నారు. ఫోక్సో కోర్టు న్యాయమూర్తిగాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసులు త్వరితగతిన పరిష్కారంలో న్యాయవాదులు సహకరించగలరని ఆశించారు. న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జియావుద్దీన్‌ని శాలువాలు, పూల మాలలు పుష్పగుచ్ఛములతో చంద్రాల గోపికృష్ణ గజమాలతో ఘనంగా సత్కరించారు.

సుజనాని అనర్హుడిగా ప్రకటించండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గెలుపుకోసం అడ్డగోలుగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న విజయవాడ పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి నామినేషన్ ను తిరస్కరించి, అనర్హుడిగా ప్రకటించాలని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ పశ్చిమ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. మొన్న బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో సుజనా చౌదరికి మద్దతుగా టీడీపీ నాయకుడు జలీల్ ఖాన్ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా దేవుడి మీద,అమ్మవారి మీద ప్రమాణం చేసి సుజనా చౌదరి కి ఒట్లేయాలంటూ ప్రమాణాలు చేయించడం పూర్తిగా ఎన్నికల నిబందలను ఉల్లంఘించడమేనని కావున పై ఉల్లంఘనల దృష్ట్యా తక్షణమే సుజనా చౌదరి అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తూ, అతనిని అనర్హుడిగా ప్రకటించాలని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ ఈరోజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్మయి ని కలిసి వీడియో ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ రవి,నంబూరి ప్రదీప్,షేక్ మెహరాజ్ లీగల్ టీం సభ్యుడు సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు ఎపిఎస్ఆర్‌టిసి డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు సోమవారం తెలిపారు. ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా తెలియచేయాలన్నారు. ఫోన్ నెంబర్ 9959225466 నెంబర్‌కు తెలపాలన్నారు.

ఫెర్టిలిటీపై చర్చను సమున్నతం చేయడానికి ఫెర్టిజ్ఞాన్ సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్, విజయవాడ ప్రసూతి, గైనకాలజికల్ సొసైటీతో పాటుగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సహకారంతో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫెర్టిజ్ఞాన్ సదస్సును నగరంలో నిర్వహించింది. సంతానోత్పత్తి పరిశ్రమకు ఒక ఆకృతిని అందించే కీలకమైన అంశాలను శోధించడానికి భారతదేశ వ్యాప్తంగా ఉన్నటువంటి వైద్యులు, నిపుణులు సమావేశమయ్యారు. విశిష్ట వక్తలు ప్రీకాన్సెప్షన్ కౌన్సెలింగ్, సంరక్షణ, వంధ్యత్వంలో జీవక్రియ ఆరోగ్యం యొక్క పాత్ర, సంతానోత్పత్తిలో కీహెూల్ సర్జరీ, ఏఆర్టీ చట్టంపై గైనకాలజిస్ట్ యొక్క దృక్పథం, ఇటీవలి పురోగతి, పురుష భాగస్వామి మూల్యాంకనం, మెరుగైన ఫలితాల కోసం ఖచ్చితత్వం, వంధ్యత్వంలో అల్ట్రా సోనోగ్రఫీ యొక్క వినియోగంపై పరిజ్ఞానాన్ని ఈ సదస్సు ద్వారా పంచుకున్నారు.

నూతన గ్రేడ్ టొయోటా రూమియన్ బుకింగ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : అధికారికంగా టొయోటా రూమియన్ కొత్త గ్రేడ్ జి-ఏటీ ధరతో పాటు ఈ-సీఎన్జీ బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటర్ అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జి-ఏటీ వేరియంట్ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన, ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియాన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. టీకేఎం తాజా ఆఫరింగ్ ను అత్యంత ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధర రూ. 13 లక్షల డెలివరీలు కాగా, మే 5 నుండి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ. 11 వేలు బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్‌లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.

ప్రజల భూములు కబ్జాకే ల్యాండ్ టైట్లింగ్ చట్టం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ప్రజల భూములు కబ్జా చేసేందుకే వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చిందని ప్రముఖ విద్యావేత్త, అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. ఎంబీ.ఎస్ శర్మ ధ్వజమెత్తారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ వివాదాలు సృష్టించి భూములను కొట్టేసేందుకు, బ్లాక్ మనీతో కొన్న భూములను చట్ట పరం చేసుకునేందుకు జగన్ రెడ్డి, జే గ్యాంగ్ కొత్త చట్టాన్ని తీసుకు వచ్చి రాష్ట్ర ప్రజలను భయపెడుతున్నారన్నారు. లాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ. 8లక్షల కోట్లు స్వాహా చేశారన్నారు. ఈ చట్టంలోని సెక్షన్-5 లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టిఆర్వో) నియామకం గురించి వుందన్నారు. టిఆర్వోలు గా జగన్ ముఠా నచ్చిన వాళ్ళను నియమిస్తారన్నారు. ల్యాండ్ టైటిల్ రిజిస్టర్ ల అసలు యజమానుల పేర్ల బదులు వైకాపా వారు చెప్పిన పేర్లు వ్రాయించుకొని భూ కబ్జాలకు పాల్పడుతారన్నారన్నారు. ఏదైనా ఆస్తి తమదేనంటూ ఎవరైనా తప్పుడు క్లెయిమ్ దాఖలు చేస్తే ఆ ఆస్తి వివాదంలో వున్నట్టు డిస్ప్యూట్ రిజిస్టర్ లో టిఆర్వో నమోదు చేస్తారన్నారు. దీనిపై అసలు యజమాని సివిల్ కోర్టులకు వెళ్ళేందుకు అవకాశం లేకుండా ఈ చట్టం నిరోదిస్తుందన్నారు. దీని ద్వారా లక్షలాది ఎకరాలు కబ్బా చేయడానికి లేదా కారు చౌకగా కొట్టెయ్యడానికీ ఆగమేగాల మీద ఈ భూభక్ష చట్టం చేశారని టీడీపీ అధికారంలోకి రాగానే ఈ చటాన్ని రద్దు చేస్తామని శర్మ అన్నారు.

అంతర్జాతీయ నృత్య దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : అంతర్జాతీయ నృత్యదినోత్సవం సందర్భంగా సోమవారం శాస్త్రీయ నాట్యాన్నిదశదిశలవ్యాప్తిజేసి, విదేశాలలో కూచిపూడి బావుటా ఎగురవేసి అంతర్జాతీయ స్థాయిలో కూడా కూచిపూడికి గుర్తింపు తెచ్చిన నాట్య లెజెండ్, పద్మ భూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం చిత్రపటానికి, నటరాజ విగ్రహానికి పూలమాలలు వేసి కూచిపూడి నాట్య ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాట్య విద్యార్థులతో పాటు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, కళాపీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, కళా పీఠం పర్యవేక్షకులు పి. పార్థసారథి, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని, పసుమర్తి హరినాధ శాస్త్రి, నాట్యాచార్య ఏలేశ్వరపు వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పాలకులు వై.వి. ఫణి కుమార్, సిబ్బంది బోలెం వీరబాబు తోపాటు పర్యాటకులు కూడా పాల్గొన్నారు.

టీమ్ విభాగంలో ధీరజ్‌కు బంగారు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ, చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలో 2006 అక్టోబర్ మాసం నుండి ఇండియా కోచ్ అయిన స్వర్గీయ చెరుకూరి లెనిన్ వద్ద శిక్షణ పొందిన రికర్వ్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ ఇండియా నెం.1 ఇటీవల సాంఘైలో జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్-1 పురుషుల టీమ్ విభాగంలో మరియు మిక్స్ టీమ్ విభాగంలో దేశాన్నికి టీమ్ బంగారు పతకాన్ని, మిక్స్ టీమ్ కాంస్య పతకాన్ని సాధించారు. ప్రపంచంలోనే తొలిసారిగా టీమ్ ఇండియా కొరియాపై 5-1 తేడాతో విజయం సాధించి టీమ్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు. రికర్వ్ టీమ్ విభాగంలో విజేతలుగా నిలిచిన చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలో ఇండియన్ ఆర్చరీ కోచ్ స్వర్గీయ చెరుకూరి లెనిన్ వద్ద శిక్షణ పొందిన బొమ్మదేవర ధీరజ్ను మరియు ఇతర టీమ్ సభ్యులైన తరుదీప్ రాయ్, ప్రవీణ్ రమేష్ జాదవ్ అభినందించారు.

అమేజాన్ పేతో వేసవి కోసం ప్రణాళిక

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : అమేజాన్ ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో మీ ఆదాలు అత్యధికం చేసుకోండని, ప్రైమ్ సభ్యులు అన్ని కొనుగోళ్లపై 5 శాతం వరకు మరియు నాన్- ప్రైమ్ సభ్యులు 3 శాతం వరకు క్యాష్ బాక్ ను ఆనందించవచ్చనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేసవి మీరు కలలు కనే వెకేషన్ గురించి ప్రణాళికను ఆరంభించే సమయమన్నారు. విమానాలు, క్యాబ్, హొటల్ బుక్కింగ్స్ నుండి వినోదాత్మకమైన ప్రయాణ గాడ్జెట్స్ వరకు మము ఉత్తమంగా వేసవి నుండి తప్పించుకునే ప్రణాళిక చేసామన్నారు. అంతర్జాతీయ విమానాల పై రూ.5000 వరకు తగ్గింపు మరియు డొమెస్టిక్ విమానాలపై 10 శాతం వరకు తగ్గింపు పొందాలన్నారు. మీ హొటల్ బసలు బుక్ చేయడానికి అమేజాన్ సిని అన్వేషించి మీ బుక్కింగ్స్ పై 30 శాతం వరకు ఆనందించాలన్నారు. ప్రైమ్ సభ్యులు తమ ఊలర్ రైడ్స్ పై 5 శాతం వరకు క్యాష్ బాక్ ను కూడా ఆనందించవచ్చన్నారు. అమేజాన్ ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో మీ ఆదాలు అత్యధికం చేసుకోండని, ప్రైమ్ సభ్యులు అన్ని కొనుగోళ్లపై 5 శాతం వరకు మరియు నాన్- ప్రైమ్ సభ్యులు 3 శాతం వరకు క్యాష్ బాక్ ను ఆనందించవచ్చనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేసవి మీరు కలలు కనే వెకేషన్ గురించి ప్రణాళికను ఆరంభించే సమయమన్నారు. విమానాలు, క్యాబ్, హొటల్ బుక్కింగ్స్ నుండి వినోదాత్మకమైన ప్రయాణ గాడ్జెట్స్ వరకు మము ఉత్తమంగా వేసవి నుండి తప్పించుకునే ప్రణాళిక చేసామన్నారు. అంతర్జాతీయ విమానాల పై రూ.5000 వరకు తగ్గింపు మరియు డొమెస్టిక్ విమానాలపై 10 శాతం వరకు తగ్గింపు పొందాలన్నారు. మీ హొటల్ బసలు బుక్ చేయడానికి అమేజాన్ సిని అన్వేషించి మీ బుక్కింగ్స్ పై 30 శాతం వరకు ఆనందించాలన్నారు. ప్రైమ్ సభ్యులు తమ ఊలర్ రైడ్స్ పై 5 శాతం వరకు క్యాష్ బాక్ ను కూడా ఆనందించవచ్చన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై అదనపు సిబ్బందితో నిఘా.

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొవ్వ మండలంలో 21 గ్రామాల్లోని 54పోలింగ్ కేంద్రాల పరిధిలో గల 32 లొకేషన్స్ లో ఐదు లొకేషన్స్ సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి నట్లు కూచిపూడి ఎస్సై టి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రాంతాలలో మిగిలిన పోలింగ్ కేంద్రాల కంటె కొంతమేర కట్టుదిట్టమైన బందోబస్తు అదనంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

కోడూరు కాల్వపై అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-కోడూరు : మండల పరిధిలోని కోడూరు శివారు దింటిమెరక కాలువ గట్టుపై నివశించే ఎస్టీ కుటుంబాలకు చెందిన నక్కా వెంకటేశ్వరరావు(50) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇతని స్వస్థలం గుంటూరు జిల్లా చోడయపాలెంకు చెందినవాడు. స్థానికుల సమాచారం మేరకు సమాచారం తెసుకున్న ఎస్సై పి.శిరీష, అవనిగడ్డ సి.ఐ త్రినాధ్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడు కుమారుడు నక్కా నాగారాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సి.ఐ. త్రినాధ్ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో అరటి తోట దగ్ధం

విశాలాంధ్ర-కూచి పూడి : మొవ్వ అగ్నిమా పక కేంద్ర పరిధిలోని ఐలూరు (తోటవల్లూరు మండలం) గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో మూడున్నర ఎకరాల తోట దగ్ధమై రూ.2:50 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. మంటలను అగ్నిమాపక కేంద్ర అధికారి జి. వెంకటేశ్వరరావు సిబ్బంది అదుపు చేశారు.

ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి లక్ష మల్లెలతో పూజ.

విశాలాంధ్ర-కూచిపూడి : క్రోధినామ సంవత్సరచైత్ర బహుళ పంచమి, అనంతరం షష్టి సందర్భంగాసోమవారంశ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారికి భక్తులు లక్ష మల్లె పూలతో పూజ చేసి అమె పట్ల గల భక్తి భావాన్ని స్పష్టంచేశారు. ఈసందర్భంగా పేద పండితులు పదావృత్తాలను సహస్రనామాలను పఠించారు. అలాగే అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకొన్నారు

అంగనవాడిలకు బాల్యవివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-కంచికచర్ల:కంచికచర్ల మండలం కంచికచర్ల సెక్టార్ పరిధిలోని అందరు అంగన్వాడి కార్యకర్తలకు ఆయాలకు బాల్యవివాహాలపై సోమవారం ఎన్టీఆర్ జిల్లా లీగల్ కం ప్రొఫెషన్ ఆఫీసర్ శ్రీ కట్ట కిరణ్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించి నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భం గా కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అటువంటి వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ముఖ్యం గా అంగన్వాడీ కార్యకర్తలపై ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు.అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం జరపటం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. బాల్య వివాహాలపై తమ తమ అంగనవాడి పరిధిలోని తల్లిదండ్రులకు ప్రతిరోజు వివాహాలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందన్నారు.తమ సెక్టార్ పరిధిలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే వాటిని నిర్మూలించడానికి అంగన్వాడి కార్యకర్తలు ముందంజలో ఉండాలి అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా అంగనవాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

జలీల్ ఖాన్... మీకిది తగునా

- మతతత్వ బీజేపీతో కలిసి మైనారిటీకి ఓట్లు వేయొద్దంటారా?

- వైసీపీ జిల్లా కార్యదర్శి షేక్ బాషి

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): మతతత్వ పార్టీలతో కలిసి మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ మైనార్టీలకు ఓట్లు వేయవద్దంటారా, ఇది మీకు తగునా అని వైసీపీ జిల్లా కార్యదర్శి షేక్. బాషి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం లో రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసినటువంటి జలీల్ ఖాన్ మతతత్వ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని పక్కన పెట్టుకొని ఓటర్లతో ప్రమాణం చేయించడం ఎంతవరకు సబబున్నారు. మతతతో పార్టీ అయినా బిజెపి అభ్యర్థి సుజనా చౌదరిని పక్కన పెట్టుకొని ఓటర్లతో ప్రమాణం చేయించడం సరైందని కాదని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు పెద్ద పీట వేస్తూ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను ముస్లింలకు సీట్లు కేటాయించారని అందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మైనార్టీ షేక్ ఆసిఫ్ ని ప్రకటిస్తే ఈ రోజున మతతత్వ పార్టీ బిజెపి అభ్యర్థికి మీరు మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు.

నగరంలో నీటి సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : మరమతులతో నగరంలోని పలు ప్రాంతాల్లో ఒక్క రోజు పాటు మంచినీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయటం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్కిల్-3 పరిధిలోని నెల్సన్ మండేలా పార్కు(ఎల్ఐసీ కాలనీ), రిజర్వాయర్ (ఇవిఎస్ఆర్) వద్ద వాల్వ్ పిట్టు వద్ద రెడ్యూసర్ రిపేరు కారణంగా ఈనెల 30వ తేదీ ఉదయం నుంచి 1వ తేదీ ఉదయం వరకు నీటి సరఫరా నిలిపివేయటం జరుగుతుందని తెలిపారు. కావున ఆయా ప్రాంతాలకు ఎల్ఐసీ కాలనీ, సీటీవో కాలని, ఫిలిం కాలనీ, ఐటీఐ రోడ్డు, మిదిలానగర్, అశోక్‌నగర్, గురునానక్ కాలనీ, జయప్రకాష్ నగర, ఆర్టీసీ కాలనీ, పీ అండ్ టీ కాలని, సాయిబాబా గుడి రోడ్డు, కేపీ నగర్, పోస్టల్ కాలనీ, ఏపీఐఐసీ కాలనీ, కేడీజీవో కాలనీ, మారుతీ కో ఆపరేటివ్ కాలని, ఫన్ ట్రైమ్ రోడ్, వాసవి నగర్, వరలక్ష్మీ నగర, కంచుకోట బజార్, 5 నెంబర్ రోట్, బ్యాంక్ కాలనీ-1, ఆచార్యరంగా నగర్, విజయవిహార్ కాలనీ, సొసైటీ క్వార్రీ, గుంటూరు బాపనయ్య నగర్, క్రీస్తురాజపురం కొండ ప్రాంతం, అరుణ్‌నగర్ కొండ ప్రాంతం తదితర ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు నగరపాలకసంస్థ కమిషనర్ తెలిపారు.

గుడివాడ ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ అసెంబ్లీ అభ్యర్థులుగా దాఖలైన నామినేషన్లలో 12 అభ్యర్థులు పోటిలో ఉన్నట్లు రిటర్నరింగ్ అధికారి పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన పార్టీలతోపాటు ఎన్నికల నిబంధనల ప్రకారంగా ఉన్న 12 మంది అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు అమె తన ప్రకటనలో తెలిపారు.

సెంట్రల్ నియోజకవర్గంలో ఇద్దరు నామినేషన్లు ఉపసంహరణ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వచ్చే నెల 13వ తేదీ జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు వేసిన ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామినేషన్లు విత్‌డ్రా చేసుకున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్, సెంట్రల్ నియోజక వర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు సోమవారం స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి తమ నామినేషన్లను ఉపసంహరించుకు న్నారు. సెంట్రల్ నియోజక వర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు వంగవీటి రాజేష్, పోపూరి సుబ్రహ్మణ్యం నామినేషన్లు వేశారు. రాజేష్, సుబ్రహ్మణ్యం నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.

పశ్చిమ బరిలో 15 మంది

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : విజయవాడ పశ్చిమ బరిలో 15 మంది ఉన్నారు. మొత్తం 17 మందిలో సోమవారం జరిగిన ఉపసంహరణ లో జనసేన నాయకులు గాయజుద్దీన్ ఇండిపెండెంట్ గా,మరో ఇండిపెండెంట్ అభ్యర్థి భవాని ఉపసంహరించుకున్నారు.

బరిలో వీరే.... జి.కోటేశ్వరరావు (సీపీఐ) ఆసిఫ్ (వైసీపీ), సుజనా చౌదరి (బీజేపీ), వినోద్ కుమార్ (బీఎస్పీ), వెంకటేశ్వరరావు(ఎస్ యూ ఎన్ పి), ఖాదర్ భాష, జగదీష్ రామచంద్రరావు (తెలుగురాజ్యాధికారి పార్టీ), సాయిబాబు (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ), పరసా సురేష్ కుమార్ (జైభీమ్ పార్టీ), పోతిన వెంకట రామారావు(జై భారత్ నేషనల్ పార్టీ), మోహన్ దుర్గ ప్రసాద్ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), రమణ ప్రసాద్ (సమాజ్ వాదీ పార్టీ), ఖాజా వలి(ఇండియన్ యూనియన్ ముస్లిం పార్టీ), ఇండెంటెంట్స్ విజయ శంకర్, శిరం నాగ మల్లేశ్వరరావు ఉన్నారు.

పాగోలు ప్రముకులు రామబ్రహ్మం కన్నుమూత

విశాలాంధ్ర-చల్లపల్లి : విశ్రాంత బిల్ కలెక్టర్, పాగోలు గ్రామ ప్రముకులు కంఠంనేని రామబ్రహ్మం (75) గుండెపోటుతో సోమవారం ఉదయం స్వగృహంలో కన్నుమూశారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. పదవీవిరమణ చేసిన తర్వాత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై, స్వచ్ఛ చల్లపల్లికి, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో తనవంతు సహకారం అందించారు. ప్రభుత్వం నుంచీ వచ్చే ఫించన న్ను ప్రజాపయోగ కార్యక్రమాలకు ఖర్చుచేస్తూ తనదైన గుర్తింపుపొందారు. రామబ్రహ్మం మృతిపట్ల పలువురు ప్రముకులు, గ్రామ ప్రజానీకం, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సంతాపం తెలియచేసి భౌతికకాయాన్ని సందర్శించారు.

CHANGE OF NAME

I, **GARLAPATI VENKATA BALA SUBRAHMANYA VIJAY** (Old Name), **S/o. GARLAPATI VENKATESWARA SARMA**, resident of D.No.20-6-53, Ramalingeswarapeta, Vijayawada-520003, NTR District, A.P. I have changed my name as **GARLAPATI BALA SUBRAHMANYA VIJAY KUMAR** (New Name), **S/o. GARLAPATI VENKATESWARA SARMA. Hereafter my name known as GARLAPATI BALA SUBRAHMANYA VIJAY KUMAR** (New Name), **S/o. GARLAPATI VENKATESWARA SARMA.**

CHANGE OF NAME

I, **MOHAMMED RAFIUNNISA** (Old Name), **W/o. SHAIK SILAR**, R/o. D.No. SF2, Venkatarama plaza, Opp : Water Tank, SKL Colony, Tadigadapa Donka Road, Yenamalakuduru - 520007, Y.S.R. Tadigadapa Municipality, Krishna Dist, A.P. I have Changed my name as **SHAIK RAFIYA BEGUM** (New Name), **W/o. SHAIK SILAR**, I Hereby declared that **MOHAMMED RAFHI VUNNISA AND SHAIK RAFIYA BEGUM** Both are one and the same. Both Name's belongs to me.

PUBLIC NOTICE

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAIAHPETA.

O.S.No.68 of 2023

Between:-

Ramavath @ Gugulothu Krishna Veni - Plaintiff

And

Ramavath Rambabu - Defendant

To

Sri Ramavath Rambabu son of Late Deepla Naik, Sugali, S.T. Kamakotinagar, Kothuru Tadepalli, D.No.3-20, Vijayawada Rural, N.T.R.District, A.P.

Whereas the above named plaintiff has instituted suit against you to dissolve the marriage performed on 26th February, 2015 by a decree of divorce and the above suit is posted for your appearance on **6th May, 2024**, You may appear before this Court on **6th May, 2024 at 10-30 AM** and file your objections if any. Failing with the matter will be decided in your absence.

Hearing Date ::6th May, 2024

// By order of Court//

Sri G.Srinivasa Goud, Advocate

Jaggaiahpeta-521175

మొవ్వ మండలంలో 8,788 మందికి పింఛన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మే నెల ఒకటో తారీఖున పంపిణీ చేసే ఏప్రిల్ నెల సామాజిక పెన్షన్ లో భాగంగా మువ్వ మండలానికి 8788 మందికి2,54, 65,500 రూపాయలు కేటాయించారు.వీటిలో ఇంటింటికి తిరిగి పెన్షన్ అందజేసేందుకు 2605 మందికి 69,16,500 రూపాయలను కేటాయించారు. సచివాలయ పరిధిలో ఆరోగ్య సమస్యలతో ఉన్న రోగులు, దివ్యాంగులు, బెడ్ రీడెన్, వయోవృద్ధులు తదితర పింఛన్దారులకు ఒకటి నుంచి 5వ తారీఖు లోపల సంబంధిత సిబ్బంది పంపిణీ చేస్తారు. సచివాలయాల వారీగా వివరాలివే.... అవురుపూడి సచివాలయంలో 407 మంది పెన్షన్ దారులు ఉండగా 153 మందికి ఇళ్లకు వచ్చి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇట్టి వద్దకు ఎవరెవరికి వివరాల లిస్టు మంగళవారం సాయంత్రానికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. అలాగే డోర్ టు డోర్ ఇచ్చే లబ్ధిదారుల కు సంబంధించిన నగదు సైతం ఎప్పుడు జమ చేసేది తెలియ రాలేదు. సచివాలయాలకు పెన్షన్ డబ్బులు కోసం ఎవరూ రావద్దని అధికారులు తెలిపారు.

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా: డి.నం. 9-61-16&17, బి.ఆర్.పి రోడ్డు, ఇస్లాంపేట, పంజా సెంటర్, విజయవాడ-5200010, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, బ్రాంచ్ మెయిల్ ఐడి: br0142@sib.co.in

బ్యాంకులో తనఖాపెట్టిన బంగారు ఆభరణాల వేలం

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా... ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత పొందిన బంగారు రుణం బకాయిలను చెల్లించవలసిందిగా పిలువునిస్తూ... విక్రయ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు సదరు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలను కల్పితంగా ఆన్‌లైన్‌లో **'ఎక్కడ ఉన్నది ఉన్నట్లు' & 'అక్కడ ఉన్నది ఏమైనా' & 'రికోర్స్ ప్రాతిపదిక లేని'** ప్రాతిపదికపై వేలం వేస్తారని రుణగ్రహీతకు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. రుణగ్రహీత **శ్రీ తోట శివ కుమార్** కోసం అకౌంట్ నం: 0142653000111023 కొరకు వేలం ఆన్‌లైన్‌లో **https://egold.auctiontiger.net** ద్వారా తేదీ: **03.05.2024**, మధ్యాహ్నం **12:00** గం. నుండి **03:00** గం.ల వరకు నిర్వహించబడును.

దయచేసి మరింత సమాచారం కోసం ఆక్షన్ టైగర్‌ని 6352632523 నంబర్‌లో సంప్రదించండి.

సం/- అధీకృత అధికారి, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మచిలీపట్నం వైసీపీకి షాక్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం: మచిలీపట్నం రాజకీయాల్లో పేర్ని నాని శిబిరంలో తీవ్ర కలకలం రేగింది. ఇప్పటి వరకు ప్రతి ఎన్నికల్లోను పేర్ని నాని అనుచరులుగా పేరొందిన శంకు శ్రీను తన అనుచరులతో వైసిపికి గట్టి షాక్ ఇచ్చారు. టిడిపిలో చేరి సంచన సృష్టించారు. వందలాదిమంది అనుచరులతో కొల్లు రవీంద్ర సమక్షంలో వందలాదిమంది కార్యకర్తలతో టిడిపిలో చేరారు. శంకు శ్రీను మాట్లాడుతూ. పేర్ని నాని ఆత్మ అభిమానాన్ని దెబ్బతీశాడు బందరు అభివృద్ధిని పాత్ర వేశాడు ఇలాంటి పేర్ని నానికి ఓట్లతోటే బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీలో చేరానని చెప్పాడు. టిడిపిలోకి నాని ప్రధాన అనుచరులు అనుచర అందరికీ తెలుగుదేశం కండువా కప్పి కొల్లు రవీంద్ర అందర్నీ ఆహ్వానించారు. కొల్లు బాబు, సిహెచ్ రాంబాబు, కమ్మిలి వెంకట్, సత్యనారాయణ, కొనదల నారాయణ, పశున రమణ, కట్ట లక్ష్మి, పెట్టి మహేష్, పెన్మంటి సుధాకర్, గౌషా, శివ, అలిశెట్టి మల్లేశ్వరరావు తదితర కార్యకర్తలు జాయిన్ అయ్యారు.

బీఎల్ఓల ద్వారా ఓటర్ల స్లిప్పులు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మే నెల 13వ తారీకు జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గానే ఉన్న తాసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి ఆదేశాలతో బిఎల్వోలు ఓటర్ల గుర్తింపు స్లిప్పులు పంపిణీ చేపట్టారు దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని 21 గ్రామపంచాయతీలలో గల 54 పోలింగ్ కేంద్రాలలోనిఓటర్లకు ఆధార్ కార్డు పరిశీలన, సెల్ ఫోన్ నెంబరు ఆధారాలతో ఆయా పోలింగ్ కేంద్రాల్లోని ఓటర్లకు స్లిప్పుల కార్యక్రమంలో బిఎల్ఓ లు సోమవారం నుంచి నిమగ్నమైనారు. మండలంలో 41,764 మంది ఓటర్లుఉండగా మహిళలు 21,469 మంది కాగా, పురుషులు 20వేల 29 మంది, జెండర్ ఒక ఓటు వచ్చే నెల13వ తారీకున వినియోగించుకోనున్నారు. కాగా గతంలో ఆయా పార్టీల ప్రతినిధులు స్లిప్పులను ఎన్నికలు రెండురోజులు ముందుగా అందజేసేవారు. అయితే దరిదాపుగా 2014ఎన్నికల నుంచి బ్రేక్ చేసి ప్రభుత్వమే ప్రతి ఎన్నికలకు స్లిప్పులు ప్రభుత్వ ఉద్యోగులతో ఇంటి ఇంటికిపంపించడం ఆనవాయితీగా మారింది.

వైసీపీ నేత టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు చెందిన వైసీపీ క్రియాశీలక నేత టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ వాణిజ్యవిభాగం జిల్లా నాయకుడు, మండల వాలంటీర్ల వ్యవస్థ కన్వీనర్, విస్సన్నపేట పంచాయతీలో వార్డు సభ్యునిగా ఉన్న అనుమోలు శివబాజికి టీడీపీ తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పోలింగ్ ఏర్పాట్లును పరిశీలించిన బాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మైలవరం, నంది గామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి ఆయా నియోజక వర్గాల్లో పోలింగ్‌కు చేసిన ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, కట్టుబడిపాలెం, కవులూరు, వెలగలేరు, ముత్యాలంపాడు, అత్కూరు, చెవుటూరు, వెంకటాపురం, కుంటముక్కల, గుర్రాజుపాలెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

విశాలాంధ్రబ్యూరో, మచిలీపట్నం: జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరు పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల పరిశీలకులు సోమవారం కృష్ణా విశ్వవిద్యాలయం సందర్శించి, వివిధ నియోజకవర్గాలకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లు పరిశీలించారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మచిలీపట్నం అసెంబ్లీ, పెడన, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీ జాన్ కింగ్స్ లే ఏ.ఆర్. ఐఎఎస్ గారు, గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులు శ్రీ నరహరి సింగ్ బంగర్, గుడివాడ, గన్నవరం, పెడన, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీ వికాస్ చంద్ర కరోల్, ఐసిఏఎస్ గారు స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ హాళ్లు ఏర్పాట్లు పరిశీలించారు.

ఎన్డీఏ కూటమిని చిత్తుగా ఓడించండి

ఇండియా కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కర్నాటి అప్పారావు, వల్లూరు భార్గవ్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: బీజేపీని బలపరుస్తున్న తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించి ఇండియా కూటమి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు, ఎంపీ అభ్యర్థి వల్లూరు భార్గవ్ పిలుపునిచ్చారు. పట్టణంలో సోమవారం ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు, ఎంపీ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌లను గెలిపించాలని కోరుతూ సీపీఐ, సీపీఎం కాంగ్రెస్ పార్టీల సంయుక్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చెరువు బజార్ ముక్యాలరోడ్, బస్టాండ్ కూడలి, బలుసుపాదురోడ్, చెరువుబజార్‌లో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ కూడలిలో ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు, ఎంపీ అభ్యర్థి కొల్లూరు భార్గవ్ మాట్లాడుతూ దేశంలో కులాన్ని, మతాన్ని విడదీసి పాలించింది బీజేపీ ప్రభుత్వం అని, దేశంలో ఏమైనా డ్యాంలను నిర్మించారా దేవుడు ఫోటోలు పెట్టి ఓట్లు అడిగే దుస్థితికి బీజేపీ దిగజారిందని అన్నారు. సీపీఎం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించి, ఇండియా కూటమి బలపరిచిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మోడీ 10 సంవత్సరాల కాలంలో ఎన్నో వాగ్దానాలు చేసి వాటిని నెరవేర్చిన దాఖలా లేవన్నారు. తాము అధికారంలోకి వస్తే రూ.15 లక్షలు ప్రతి ఒక్కరి అకౌంట్‌లో వేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, వాటిని నెరవేర్చకుండా మళ్ళీ తమను గెలిపించాలని, ఓట్లు అడగటం దారుణం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు బిజెపి చేసిన అన్యాయం ఏ పార్టీ చేయలేదని, బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచారంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా, బాబూరావు, సీపీఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, వత్సవాయి మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సీపీఎం నాయకులు ఫేక్ గౌస్ మియా, మండేపూడి చంద్రశేఖర్, రావెళ్ల శేషు, కోట రవికుమార్, పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాచేపల్లి వీరభద్రరావు, కే నాగేశ్వరరావు, ఎం ధనుంజయరావు, కుమారస్వామి, అబ్దుల్ అజీర్, శ్రీనివాసరావు, సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వ్యాపారులకు బుద్ధి చెప్పండి

- కొండప్రాంత వాసుల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌కు కృషి చేస్తా
- విజయవాడ పశ్చిమ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్నికల రణరంగంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి రాజకీయ వ్యాపారస్తులకు, రాజకీయాలను అమ్ముకునే వారికి, రాజకీయాలను నమ్ముకున్న వారికి మధ్య పోటీ జరుగుతుందని, రాజకీయాలను నమ్ముకుని ప్రజల కోసం పని చేసే వారిని గెలిపించి రాజకీయ వ్యాపారస్తులకు బుద్ధి చెప్పాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావుతో అన్నారు. 38వ డివిజన్, 52వ డివిజన్ ప్రాంతాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఢిల్లీ నుంచి డబ్బు సంచులతో వచ్చి గెలిచిన తరువాత తిరిగి ఢిల్లీ వెళ్లే వారిని కాకుండా మీమీ గల్లీలోకి వచ్చి ప్రజా సమస్యలను తెలుసుకుని చట్టసభలో చర్చించి పరిష్కరించే వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ అభ్యర్థి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ అభ్యర్థులు ఓట్లు అడగటానికి ఇంటికి వచ్చినప్పుడు ఏపీకి రాజధాని ఏది? ఎందుకు కట్టలేదు,? ఎవరు అడ్డు తగిలారు? అని ప్రశ్నించాలన్నారు. ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైసీపీ కేంద్రాన్ని ప్రశ్నించలేదన్నారు. ప్రశ్నిస్తే తాము కూడా కేజ్రీవాల్ లాగా జైలుకు వెళతామనే భయంతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. కాంగ్రెస్, సీపీఎం, ఆమ్‌ఆద్మీ పార్టీలు బలపర్చిన సీపీఐ అభ్యర్థిగా తనను గెలిపిస్తే రాష్ట్ర ప్రజాయోజనాలు, విజయవాడ నగర అభివృద్ధి కోసం పని చేస్తానని స్పష్టం చేశారు. 38వ డివిజన్‌లో కొండ శిఖరాగ్రానికి వెళ్లి ప్రజలను కలిసినప్పుడు గతంలో వామపక్షాలు అధికారంలో ఉన్నప్పుడే కొండ ప్రాంత వాసుల కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి త్రాగునీరు అందించారని, మెట్ల మార్గం నిర్మించారని వారు గుర్తు చేసి ఈ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థినైన తనకు ఓట్లు వేస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొండ ప్రాంతవాసుల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓట్లు ఎవరికీ ఊరికే రావని, కష్టపడి పని చేసే వారికి ఓట్లు వస్తాయన్నారు. ప్రచారం సందర్భంగా తనకు ప్రజల ఆదరణ ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానే నమ్మకం, ధైర్యం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు 'కంకి-కొడవలి' గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం లెనిన్ భవన్ వద్ద ప్రారంభమైన బ్రాహ్మణ వీధి, మల్లికార్జునపేట కొండ ప్రాంతం, అద్దరోడ్డు తదితర ప్రాంతాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివరావు, స్థానిక నాయకులు కంచర్ల నాగేశ్వరరావు, గుండు భాస్కరరావు, సిహెచ్.రాజు, కే.సోమయ్య, జి.సుబ్బారావు, మహిళా సమాఖ్య నాయకులు కొట్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు మూకల అప్పారావు అకాల మృతి

- సంతాపం తెలిపిన ఉపాధ్యాయ సంఘాల నేతలు

విశాలాంధ్ర-విజయవాడ: ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు, సామాజిక సేవకుడు మూకల అప్పారావు (62) ఆదివారం అర్ధరాత్రి మరణించారు. ఈ నెల 22న ఎస్టీయూ నాయకుని కుమార్తె వివాహానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయపడి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విద్యార్థి దశలో వామపక్ష భావాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్‌లో నాయకత్వం వహించారు. ఉన్నత విద్య చదివి 1993లో నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో సైన్స్ అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించి ఆ క్రమంలో ఉపాధ్యాయ ఉద్యమం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ)లో సాధారణ సభ్యునిగా చేరి జిల్లా మండల రాష్ట్ర స్థాయిలో అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయవాణి పత్రిక ప్రధాన సంపాదకులుగా, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ముఖ్యంగా విజయవాడలో 010 పద్దు క్రింద జీతాలు చెల్లింపు సమస్యలపై సాగిన ఉద్యమంలో 900 మంది ఉపాధ్యాయులు అందరిని సబ్ కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నాలో కూర్చోబెట్టి, తద్వారా పాలకులను గడగడలాడించి 010 సాధించడలో కీలక పాత్ర పోషించిన ఘనత ఉద్యమ నేత మూకల అప్పారావుదే. విజయవాడలో సక్సెస్ పోస్ట్‌లు సాధించడంలో విశేష కృషి చేస్తూ అనేక ఉద్యమాలు చేసి ఉపాధ్యాయులకు అండగా నిలిచిన వ్యక్తి. విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యలు మీద అనర్గళంగా ఉపన్యాసం ఇచ్చే గొప్ప నాయకుడు అప్పారావు. అంతర్గత సమస్యల వల్ల ఎస్టీయూకు దూరమై నోబుల్ టీచర్స్ యూనియన్ ఏర్పాటు చేసినప్పటికి మాతృ సంస్థ ఎస్టీయూ అని గర్వంగా చెప్పేవారు. ఇంకా రెండు నెలల్లో జూన్‌లో ఉద్యోగ విరమణ అవ్వాల్సి ఉంది. ఈ లోగానే మృత్యువు కాటేసింది. గతంలో రెండు సార్లు ప్రాణాపాయం నుండి బయట పడి క్షేమంగా ఇంటికి వచ్చిన అప్పారావు ఈ సారి మాత్రం మృత్యువుతో పోరాడి మరణించారు. అప్పారావు ఖాళీ సమయాల్లో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు ఉండేవారు. శాసన మండలిలో ఉపాధ్యాయ సంఘం నాయకులు గెలుపు కోసం విశేష కృషి చేశారు.

పలువురు సంతాపం:

అప్పారావు మరణవార్త తెలుసుకున్న పలువురు ప్రముఖులు స్థానిక అమ్మ కళ్యాణ మండపం సమీపంలోని ఆయన స్వగృహం నందు ఉంచిన భౌతిక దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఉద్యమ నాయకులు సహచర ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీలు జల్లి విల్సన్, కత్తి నరసింహా రెడ్డి ,ఏఎస్ రామకృష్ణ, పి అశోక్ బాబు, సీపీఎం రాష్ట్ర నాయకులు చిగురు పాటి బాబురావు వైసీపీ నాయకులు దేవినేని అవినాష్, వెల్లంపల్లి శ్రీనివాస్, తెదేపా నాయకులు బోండా ఉమామహేశ్వరరావు, మాజీ మేయర్ తాడి శకుంతల, ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రఘునాథ్ రెడ్డి , రాష్ట్ర నాయకులు జోసెఫ్ సుధీర్ , కే కోటేశ్వరరావు, చంద్రశేఖర్, వేణు గోపాల్, మస్తాన్, అబ్దుల్ హక్, లక్ష్మీనారాయణ, కొమ్ము ప్రసాద్, మండవ శ్రీనివాస్ అరసం అరుణకుమార్, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, పీఆర్‌టీయూ నోబుల్ టీచర్స్ తదితర సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. అప్పారావు అకాల మరణం విద్య, ఉపాధ్యాయ ఉద్యమ రంగానికి తీరనిలోటు అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. అప్పారావు అంతిమయాత్ర అంత్యక్రియలు సోమవారం సాయంత్రం స్మశాన వాటికలో కుటుంబ సభ్యులు నిర్వహించారు.

కూటమి ప్రభుత్వంతోనే నిర్మాణ రంగానికి పూర్వవైభవం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: కూటమి ప్రభుత్వం రాగానే నిర్మాణ రంగానికి పూర్వవైభవం తెస్తామని, భవన నిర్మాణ కార్మికులందర్నీ ఆదుకుంటామని వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలోని 25 లక్షల మందికి పైగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల బతుకులను ఛిద్రం చేసిం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వినుకొండ నియోజకవర్గం పెయింటర్స్ అసోసియేష న్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున సోమ వారం తెలుగుదేశంలో చేరారు. కొణిదల శ్రీనివాస రావు, గంగినేని రాఘవరావు ఆధ్వర్యంలో మొత్తం 52 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చు కున్నా యి. టీడీపీ కార్యాలయంలో వారిని జీవీ ఆంజనే యులు, మక్కెన మల్లికార్జునరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జీవీ మాట్లా డుతూ తెలుగుదేశం హయాంలో సులువుగా దొరికే ఇసుకను అడ్డంగా తవ్వేసి.. అడ్డదారుల్లో అధిక ధరకు అమ్మేసుకుని.. ఇదే ఇసుకపై ఆధార పడే భవన నిర్మాణ కార్మికుల బతుకులను బుగ్గిపాలు చేసిందన్నారు. సంక్షేమ బోర్డు నిధు లను సైతం దారి మళ్లించి కార్మికు ప్రయోజ నాలను అటకెక్కించిందన్నారు. టీడీపీ హయాంలో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును స్వతంత్రంగా, సమర్థంగా పని చేయనిచ్చా మని తెలిపారు. నవరత్నాల పథకాలే అందిస్తున్నా మంటూ అదనపు ప్రయోజనాలను తుంగలో తొక్కే సిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే వారి సమ స్యలన్నీ తీర్చడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేలాది క్లైయిమ్‌లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

చిట్టిబొమ్మ కోటేశ్వరరావుకు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : సీపీఐ సీనియర్ నాయకులు చిట్టిబొమ్మ కోటేశ్వరరావు(85) అనారోగ్య కారణంగా పెద్దవడ్లపూడిలో మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జవ్వాది సాంబశివరావు, పెద్దవడ్లపూడి గ్రామ సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

దళిత ద్రోహి జగన్‌కు బుద్ధి చెప్పండి

విశాలాంధ్ర-మంగళగిరి: దళితులను కొట్టి హత్యలు చేస్తున్న వారికి సీట్లు ఇస్తున్న జగన్‌మోహన్ రెడ్డికి ఓట్లు వేయాలా అని ఒక్కసారి ఆలోచించండి ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు కోరారు. మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో చెన్నకేశవులు మాట్లాడుతూ ఎస్సీలకు కేటాయించిన 27 పథకాలు రద్దు చేసి రూ.72 వేల కోట్లను దోచుకు తిన్న దళిత ద్రోహికి ఓట్లు వేయవద్దని, మా పార్టీ అభ్యర్థి మంగళగిరి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న గుర్రం రామారావును గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బండి ప్రసాద్, డి.దుర్గాప్రసాద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు నాగయ్య మాదిగ, గుర్రం వినయ్, గూడూరు నిరంజన్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు సైనం జాన్ బాబు, కోఆర్డినేటర్ శంకర్, పి.రాజారావు, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నరేష్‌బాబుకు 'థామస్ వైట్ క్లౌడ్' అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రముఖ సీనియర్ స్పుయిన్ సర్జన్, మల్లిక స్పుయిన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జె.నరేష్‌బాబు స్కోలియోసిస్ రీసెర్చ్ సొసైటీ వారి ప్రతిష్టాత్మక 'థామస్ వైట్ క్లౌడ్' అవార్డును గెలుచుకున్నారు. శాన్ డియాగో, కాలిఫోర్నియాలో జరిగిన 31వ స్కోలియోసిస్ రీసెర్చ్ సొసైటీ ఐఎంఏఎస్టీ కాన్ఫరెన్స్‌లో ప్రపంచవ్యాప్తంగా సమర్పించిన 1500 పేపర్లలో 100 పోడియం ప్రదర్శన కోసం ఎంపిక చేశారు. వీటిలో టాప్ 15 ప్రతిష్టాత్మక వైట్ క్లౌడ్ అవార్డుకు ఎంపికయ్యాయి. ఈ సంవత్సరం అవార్డుకు నామినేట్ చేసిన ఏకైక భారతీయ పరిశోధన యాదృచ్ఛికంగా ఇప్పటి వరకు ఈ అవార్డుకు ఎంపికైన రెండవ భారతీయ పరిశోధన ఇది. జడ్జ్‌ల బృందం, నిపు ణులైన ప్రేక్షకుల పోల్ అధా రంగా ఉత్తమ పరిశోధనగా ఎంపిక జరిగింది. డాక్టర్ నరేష్‌బాబు పరిశోధన మొదటి స్థానంలో నిలిచి భారతదేశం నుంచి మొదటిసారిగా అవార్డును పొందిన అరుదైన గుర్తింపు పొందింది. చైనా పరిశోధన రెండో స్థానంలో నిలువగా, నెదర్లాండ్స్ పరిశోధన మూడో స్థానంలో నలిచాయి. డాక్టర్ నరేష్‌బాబు ఆధ్యయనంలో తరచుగా మెడలో స్పాండిలైటీస్ లక్షణాలు ఉన్నప్పటికీ ఎంఆర్‌ఐలో ఎటువంటి ఒత్తిడి లేకుండా ఉండటం గమనించారు. ఇటువంటి 15 మంది పేషంట్లపై దృష్టి సారించారు. అనూహ్యం గా వీరందరిలో ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ఈ పరిశోధనలో కనుగొనటం విశేషం. వెన్నెముక పరిశోధనలు అభివృద్ధి చేయడంలో డాక్టర్ నరేష్ అంకి తభావం, రంగానికి చేసిన కృషికి తగిన గుర్తింపు లబించింది.

వావిలాల విలువలు అనుసరణీయం: అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: వావిలాల విలువలు అనుసరణే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని మంత్రి అంబటి రాంబాబు అన్నారు సోమవారం వావిలాల గోపాల కృష్ణ 21వ వర్ధంతి సందర్భంగా మంత్రి, గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ ఘనంగా నివాళులు అర్పించారు. అంబటి మాట్లాడుతూ నిష్పక్షపాతం , నిరడంబరత్వం, నిజాయితీతో కూడిన జీవన విధానం వావిలాల గోపాలకృష్ణ కే సాధ్యమైందని అన్నారు. వావిలాల స్మృతి వనంలో 21వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గోపాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లటం నైతిక బాధ్యతన్నారు.

వావిలాల స్ఫూర్తిని కొనసాగిద్దాం: కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: స్వాతంత్ర సమరయోధుడు తెలుగు గాంధీగా పేరు ప్రఖ్యాతులు గడించిన సత్తెనపల్లి వాసి వావిలాల గోపాలకృష్ణయ్య ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని ఎన్‌డిఏ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు సోమవారం వావిలాల స్మృతి వనంలో ఆయన సమాధికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ సత్తెనపల్లి ప్రాంతంలో శాసనసభ్యుడిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు వావిలాల శ్రీకారం చుట్టారన్నారు. నిరాడంబరత స్వచ్ఛమైన జీవితాన్ని వావిలాల నుండి నేటి యువతరం నేర్చుకోవాలన్నారు. సత్తనపల్లి ప్రాంతంలో తాను పోటీ చేయటం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అభివృద్ధి అంటే పరిశ్రమలు ఏర్పాటు, మౌలిక సౌకర్యాలు కల్పించడం అని అన్నారు కార్యక్రమంలో పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ నియోజకవర్గంలోని నూజండ్ల మండలం చింతల చెరువు గ్రామ తెలుగుదేశం పార్టీకి చెందిన 5 కుటుంబాలు వైసీపీలోకి చేరారు. అలాగే 28 వార్డు తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అయిన బాజి తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలోకి చేరారు. అలాగే వినుకొండ నియోజకవర్గంలోని ఈపూరు మండలం చిట్టాపురం గ్రామం కి చెందిన మెట్టెలనరేంద్ర వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మానాయుడు మాట్లాడుతూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రి ఈ ఐదేళ్లలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని చెప్పారు.

బొందిలి సంఘానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న బొందిలి సామాజిక వర్గం వారందరికీ వైసీపీ అండగా ఉంటుందని, తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో ఓ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన బొందిరి సంఘం ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, బొందులి సామాజిక వర్గం వారికి ప్రభుత్వం పథకాలను పూర్తిస్థాయిలో అందజేస్తామని అన్నారు. బొందిలి సంఘం నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఘనంగా సన్మానించారు.

వైసీపీలో చేరిన 50 కుటుంబాలు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామానికి చెందిన 50 మంది టిడిపి కుటుంబాలు ఎమ్మెల్యే గోపిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

హోం ఓటింగ్ జాగ్రత్తగా చేపట్టాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మే 3వ తేదీ నుండి ప్రారంభమయ్యే హెూం ఓటింగ్‌ను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, హెూం ఓటింగ్ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్ధులు లేదా వారి పోలింగ్ ఏజంట్లు కూడా ఉంటారని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో హెూం ఓటింగ్, ఈవిఎంల కమిషనింగ్, ఫెసిలిటేషన్ సెంటర్స్ అంశాలపై ఏఆర్‌ఓలతో కలిసి సెక్టార్ అధికారులు, హెూం ఓటింగ్ బృందాలు, పోస్టల్ బ్యాలెట్ బృందాల సభ్యులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా అమలు చేయనున్న హెూం ఓటింగ్ విధి, విధానాలపై విధులు కేటాయించబడిన వారంతా సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. హెూం ఓటింగ్ సమయంలో పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ రికార్డ్ చేయబడుతుందని, పోటీలో ఉన్న అభ్యర్ధులు లేదా వారి పోలింగ్ ఏజంట్లు కూడా ఉండవచ్చని తెలిపారు. సమావేశంలో ఏఆర్‌ఓలు సునీల్ కుమార్, భీమరాజు, ప్రదీప్ కుమార్, వెంకటలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

తూర్పును గంజాయి హబ్‌గా మార్చేశారు..

విశాలాంధ్ర-గుంటూరు : తూర్పు నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే గంజాయి హబ్‌గా మార్చేశారని శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్‌లో 11వ రోజు ప్రజా దీవెన యాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి పార్టీ మేనిఫెస్టోని ప్రజలకి తెలియజేశారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో ఏ ప్రాంతంలోకి వెళ్లిన గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుందని అన్నారు. యువత భవిష్యత్తు నాశనం చేస్తున్న వైసీపీ నాయకులుకు తగిన బుద్ధి చెబుతామని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి లేకుండా కట్టడి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సలీం, హఫీజ్, చీష్టి, కొణిదెల దుర్గప్రసాద్, రాజేష్, బద్రి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి: షిబ్లి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసుకుంటేనే మైనార్టీల సంక్షేమం, మైనార్టీల అభివృద్ధి, ఆర్థిక, రాజకీయ, సామాజిక, మతపరమైన అన్ని అంశాల్లో అభివృద్ధి చెందుతామని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ అన్నారు. సోమవారం స్థానిక బ్రాడీపేటలో ఉన్న ఓ హోటల్‌లో 'ఆంధ్రప్రదేశ్ నందు ముస్లిం, మైనార్టీల సంక్షేమం నాడు-నేడు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్)రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఖాజావలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి దాదాపు 17 మైనార్టీ సంఘాలు వారు పాల్గొని టీడీపీకి ఏకగ్రీవంగా మద్దతు ఇస్తూ తీర్మానం చేశారు. అనంతరం షిబ్లీ మాట్లాడుతూ 5 కోట్ల ప్రజల ఏకైక రాజధాని అమరావతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. షేక్ ఖాజావలి మాట్లాడుతూ మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి, ముస్లిం హక్కుల పోరాట సమితి, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, ముస్లిం చైతన్య వేదిక, రాష్ట్ర ఇమాన్ మజ్లిస్, ఇస్లామిక్ ఫ్రంట్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, ఏపీ ముస్లిం కౌన్సిల్, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) స్టేట్ ప్యానల్ మ్యాచ్ అధికారులకు మంగళగిరిలోని ఏసీఏ సెంట్రల్ జోన్ అకాడ మీలో వర్క్‌షాప్ నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాప్‌ను ఏసీఏ గేమ్ డెవలప్‌మెంట్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్. కుమార్ సోమవారం ప్రారంభించారు. వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరు చుకోవాలనే ఉద్దేశంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి.శరత్‌చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీసీసీఐ ఎంపైర్ సీహెచ్ రవికాంత్‌రెడ్డి, ఏసీఏ స్టాటిస్టిషియన్, స్కోరర్ నరసింహారావ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నీ వర్గాలను ఇబ్బంది పెట్టిన వైసీపీ

విశాలాంధ్ర-పెదకాకాని : ఎన్డీఏ కూటమి అభ్యర్థులు రాష్ట్రంలో 175 అసెంబ్లీ 25 పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించటం తథ్యమని మండల జనసేన పార్టీ అధ్యక్షులు వీరెల్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2019లో వైసీపీకి ప్రజలు అత్యధిక మెజార్టీ ఇచ్చి అధికారంలో కూర్చోబెడితే రాష్ట్రంలోని ప్రజలను ప్రతిపక్ష పార్టీలను, అన్ని వర్గాలను ఆర్థికంగా ఇబ్బందులకు చేసిందన్నారు. కావున రాష్ట్రంలోని ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఓడించటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇటీవల కొప్పురావూరులో జనసేనకు చెందిన 150 మంది కుటుంబాలు వైసీపీలో చేరారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొప్పురావు జనసేన పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి పాండు, జనసేన మండల కార్యదర్శి విన్నుకోట సుబ్రమణ్యం, బండారు శ్రీనివాసరావు, తోకల మురళి, ప్రసాదు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీపై సమీక్ష

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మే 1వ తేదీన జరగనున్న సామాజిక భద్రత పింఛన్లు పంపిణీపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జీవీఎన్ గుప్తా మాట్లాడుతూ బ్యాంకు అకౌంట్ లేని, కదలలేని వృద్ధులు, వికలాంగ పించ నుదారులకు ఇంటి వద్దకు వెళ్లి పించన్ నగదు ఇవ్వాలని ఆదేశిం చారు. ప్రభుత్వం గుర్తించి పంపిన జాబితా ప్రకారం ఇంటికి వెళ్లి మే 1వ తేదీన పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

తెలంగాణ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-గురజాల: పట్టణంలోని పులిపాడు అడ్డరోడ్డు వద్ద సోమవారం సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో ముందస్తు సమాచారం ద్వారా తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి బైక్‌పై తరలిస్తున్న తెలంగాణ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బైకుపై వెళ్తూ గోతంలో 18 ఫుల్ బాటిల్స్, 48 కోటర్స్ బాటిల్స్ తరలిస్తుండగా పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న తెలంగాణ మద్యం విలువ సుమారు 23వేలు ఉంటుంది అని పోలీసులు తెలిపారు. నిందితుడు దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన షేక్ సైదా, అతనితో పాటు మరో ఇద్దరు దాదాసాహెబ్, మనీ ముగ్గురిని రిమాండ్ పంపించినట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

జగన్ ప్రభుత్వంపై యువత యుద్ధానికి సిద్ధం

విశాలాంధ్ర-పెదకాకాని : యువత జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని మాజీ శాసనసభ్యులు, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. సోమవారం పెదకాకానిలోని యాదవ పాలెంకు చెందిన వైసీపీ యువత టీడీపీలోకి చేరారు. అనంతరం ధూళిపాళ్ళ మాట్లాడుతూ వైసీపీ హయాంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. యువతకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగు దేశం పార్టీతోనే యువత భవిష్యత్తు ముడిపడి ఉంద ని చెప్పారు. భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలంటే చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని అన్నారు. తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి విజయమే లక్ష్యంగా యువత పనిచేయాలని సూచించారు. టీడీపీలో చేరిన వారిలో యాదవపాలెంకు చెందిన దానబోయిన మహేష్ బాబు, ఆరుదల చింతయ్య, చింకా రాజుగో పాల్, ఆరుదల కృష్ణ, దానబోయిన గోపిచంద్, దారం బాజీ బాబు, తోట రాజు, తుల్లిమిల్లి అజయ్, తోట కిరణ్, దానబోయిన భార్గవ్ రామ్‌తదితరులు ఉన్నారు. పెదకాకాని మండల నాయకులు దర్శి భాస్కరరావు, కాజా అంకమ్మరావు, దానబోయిన శ్రీనివాసరావు, తోట నారాయ్య, దానబోయిన చింతయ్య పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి ఓటమి ఖరారు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో ఓటమి ఖరారైందని కూటమి నాయకులు అన్నారు. సోమవారం మంగళగిరి పట్టణం 27వ వార్డులోని రాజీవ్ గృహకల్ప, పావురాల కాలనీ, మార్కండేయ కాలనీ, మస్యం వారి వీధిలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి నారా లోకేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు దామర్ల రాజు, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, వచ్చేది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతోనే అన్ని వర్గాల ప్రజా సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మాలల అభివృద్ధి టీడీపీతోనే..

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో మాలల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకటరావు అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండి మాలలను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. మాలల అభివృద్ధి, అభ్యున్నతిని అడ్డుకట్ట వేసిందని రానున్న సార్వత్రిక ఎన్నికలలో మాలలు అందరూ టీడీపీకి మద్దతు తెలియజేస్తూ విజయానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలన విముక్తి కోసం మాల సంఘాలు పనిచేస్తాయి. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థని తన సామాజిక వర్గం గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. వివిధ హోదాలో ఉన్న ప్రభుత్వ ఉన్నత అధికారులు అందరు కూడా రెడ్డి సామాజిక వర్గం అని ఇంకెక్కడా దళితుల పక్ష పాతివి అని విమర్శించారు. దళితులను అనేక ఇబ్బందులకు గురిచేసిన వైసీపీ అంతంశగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.

ప్రణాళికతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు

విశాలాంధ్ర-శావల్యాపురం : విద్యార్థులు క్రమశిక్షణ, చక్కటి ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పీఎంసీ చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వేల్పూరు జడ్పీ పాఠశాలలో ఇటీవల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు వచ్చేందుకు కృషి చేసిన పీఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితంలో పదో తరగతి తొలిమెట్టు అని, ఇక్కడ నుంచి జీవిత ప్రయాణం ప్రారంభం అవుతుందని తెలిపారు. జీవి తంలో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ఇక్కడ నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. వివేకానంద స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సంద్రపాటి చలపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు వెళ్లిన సమయంలో ఆరోగ్య నియమాలు కచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు రామయ్య, మణికంఠ, సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుడు జ్యోతి శ్రీనివాసరావును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోమ టినేని అశోక్ చౌదరి, తల్లి దండ్రులు పొత్తూరి పూర్ణచంద్రరావు, బొల్లా రామకృష్ణ, పారా వెంకటేశ్వర్లు యలవర్తి నాగేశ్వరరావు, మానం ఏడుకొండలు, దూళ్ళ రంగా, మర్రి నాగేశ్వర రావు, వెల్లంచెరువు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మండిని సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక మార్కాపురం రోడ్ లోని గొర్రెల మండిని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను పలకరిస్తూ, వారి బాగోలు తెలుసుకుంటూ, రానున్న ఎన్నికల్లో మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

టీడీపీ పథకాల ప్రచారం

విశాలాంధ్ర-వినుకొండ: నాగిరెడ్డిపల్లి, డ్రైవర్స్ కాలనీ, విఠంరాజుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ పథకాల గురించి వివరిస్తు వారి సమస్యలు తెలుసుకున్నారు. వినుకొండ నియోజకవర్గ టీడీపీ - జనసేన- బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు. ఈ సందర్భంగా జీవి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను, వినుకొండ నియోజకవర్గం బీజేపి నాయకులు యార్లగడ్డ లెనిన్ కుమార్, టీడీపీ - జనసేన - బీజేపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

పెమ్మసాని ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-పెదకాకాని : తోటలో సోమవారం గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, తాడికొండ నియోజక వర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీల ఉమ్మడి తాడికొండ శ్రావణ కుమార్ గుంటూరు నియోజకవర్గ తూర్పు తెలుగుదేశం, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి నజీర్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

రజిని గెలుపు, అభివృద్ధికి మలుపు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మంత్రి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విడదల రజినీ గెలుపు అభివృద్ధికి మలుపు అని బ్రాహ్మణ యువ చైతన్య సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు తాడేపల్లి విజయ కృష్ణశర్మ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆమెకు బ్రాహ్మణ యువ చైతన్య సమాఖ్య సంపూర్ణ మద్దతు తెలిపింది. బ్రాహ్మణులను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఏటీ అగ్రహారం 1వ లైన్ నుంచి ప్రారంభించిన ఆయనకు బ్రాహ్మణ కుటుంబాల నుంచి విశేష స్పందన లభించింది. మా ఓటు మీకే అంటూ తాడేపల్లికి హామీ ఇచ్చారు. వైసీపీ నేతలు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, నిమ్మరాజు శారదా లక్ష్మి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఆర్టీసీ ప్రసాద్, పాటిబండ్ల బాబు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, శివరామ్ నగర్ 9వ లైను, డోరు నెం.26-20-260రు కాపురస్తులు **కుమ్మర కోటేశ్వరరావు గారి కుమారుడు కుమ్మర క్రాంతి కుమార్ (సెల్: 9177649458)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **G4280252** ఒరిజినల్‌ను **ది.12-04-2024**న నా ఇంటి వద్ద నుండి చుట్టుగుంట సెంటర్‌కు ఫొటోస్టాట్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోగొట్టు కున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) : గురజాల

O.S. No. 162 / 2022

బిట్వీన్ :
షేక్ సలార్ & 3 వగైరాలు ...వాదులు
మరియు
బొర్రా జానీ భాషా & ఇతరులు ...ప్రతివాదులు
టు,
1)బొర్రా జానీ భాషా, S/o.షరిదల్లి, 2)బొర్రా షాయజ్, S/o.జానీ భాషా, 3)బొర్రా సాదియా, W/o.ఖాదర్ హుస్సేన్, 4) రావుల్ల పూర్ణ చంద్రరావు, S/o.సృష్ణబ్రహ్మాచారి. అందరి నివాసం గురజాల (పోస్ట్ & మం).

పై నెంబరు దావాను వాదులు మీపై భాగపంపిణీ నిమిత్తం దావా దాఖలు చేయగా సదరు దావా యందు మరియు యింజక్షన్ పిటీషన్ IA No. 272/2022న మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీకోర్ట్ వారు **ది.02-05-2024**వ తేదీన వాయిదావేసినారు. సదరు వాయిదారోజు ఉ॥గం॥ **10:30**ని॥లకు మీరు స్వయంగాగాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు, లేని లేనియెడల సదరు దావాను మీకు పరోక్షంగా తీర్మానించబడును.
వాయిదా తేది **:02-05-2024**

కె.వి. నాగార్జున, వాదులు తరపు న్యాయవాది
గురజాల, సెల్: 9966109194

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : వినుకొండ
ఓ.ఎస్.నెం.66/2021

బిట్వీన్:
వడ్లమూడి హరిబాబు - పిటీషనర్ / వాది
And
వడ్లమూడి ప్రభాకరు, తండ్రి వెంకట రామయ్య పునుగోటి వారిపాలెం గ్రామం, చిట్టాపురం శివారు, ఈపూరు మండలం, పల్నాడు జిల్లా.
- రెస్పాండెంట్ / ప్రతివాదులు
నోటీసు

పై నెంబరు గల దావాను రెస్టోవర్ చేయించమని కోరుచూ **ఐ.ఎ.532/2022 (ఆర్డర్ నై, 9 రూల్ 9** ప్రకారము) పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు నీకు నోటీసు నిమిత్తము **ది.01-05-2024**వ తేదీకి వాయిదా వేసియున్నారు. లోగడ నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినప్పటికిని నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపరులో ప్రకటించమని **ది.01-05-2024** నాటికి వాయిదా వేసియున్నారు. కావున నీవు వాయిదా రోజున అనగా **ది.01-05-2024**వ తేదీన **ఉదయం గం10-30 ని॥**లకు నీవు స్వయముగా గాని నీ తరపు న్యాయవాది ద్వారా గాని కోర్టునందు హాజరై నీకు ఉన్న ఆక్షేపణలను తెలియజేయ వలసినదిగా నిన్ను కోరడమైనది లేనియడల శ్రీకోర్టు వారు నీవరోక్షముగా తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా: 01-05-2024
(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

అనమనమూడి అజయ్‌బాబు,
యం. సామ్రాజ్యం,
వాదీ తరుపు న్యాయవాదులు,
వినుకొండ - 522647,
సెల్ నెం.9440863275
వినుకొండ, తేది : 24-4-24

పిన్నెల్లి గెలుపు కోరుతూ ప్రచారం

విశాలాంధ్ర-దుర్గి : ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్గి గ్రామంలో సోమవారం వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తల్లి రాములమ్మ, చెల్లెలు నాగమణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి వారు ఇంటింటికి వెళ్లి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలిదండి గోపాల్, కటకం చినవెంకటయ్య, శెట్టిపల్లి కోటేశ్వరరావు, కపలవాయి సూర్యనారాయణ, కె.పెద్ద అప్పారావు, యకటీల బుచ్చిబాబు, కటకం గోపాల్, జక్కా బాజీబాబు, జంగా కొండలు, కర్నాటి సుబ్బారావు, చింతా చిన నరసింహారావు, చింతా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జొన్నకంకులను తగలబెట్టిన దుండగులు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొమ్ము పెదపేరయ్య అనే రైతు యొక్క పొలంలో కోసి ఉన్న 5 ఎకరాల జొన్నకంకులను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టిన ఘటన చోటు చేసుకున్నది. పంట కోల్పోయిన రైతుకు రెండు లక్షలు నష్టం కలిగినట్లు తెలిపారు. కొమ్ము పెదపేరయ్య టిడిపి పార్టీలో క్రియాశీలంగా ఉండటంతో అధికార పార్టీకి చెందిన వ్యక్తులే ఈ దుర్ఘటనకు పాల్పడారని రెడ్డిపాలెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

లోకేష్‌ను గెలిపించుకుంటాం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర మొత్తం పాల్గొన్న సందు వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా నుంచి ఒక టీంగా వచ్చి స్థానిక ఎయిమ్స్ ఎదురుగా గత మూడు నెలలుగా రూమ్ తీసుకొని ఉంటూ సొంత ఖర్చులతో పాంప్లెట్ ముద్రించి ప్రచార కార్యక్రమం చేశారు. మా లక్ష్యం లోకేష్ బాబు అఖండ మెజారిటీతో గెలవాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలను తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులగల బాలు, పూసల ఓబయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో సుచరిత ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వైసీపీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మేకతోటి సుచరిత సోమవారం ఫణిదం, తాడికొండ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాలలో కలయ తిరిగారు. తాడికొండ చెంచు కాలనీలో మంచినీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నవరత్నాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, సర్పంచి తోకల సరోజిని, ఉప సర్పంచి ఉయ్యూరు వెంకటరెడ్డి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పింఛన్లపై వైసీపీ కుట్రలు : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అవ్వాతాతలు, వికలాంగుల పింఛన్లపై అధికార వైసీపీ కుట్రలన్నీ తేటతెల్లమై పోయాయని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సినంత ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులు ఉండి, ఎన్నికల సంఘం ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ ఇంటింటికీ పింఛన్ల పంపిణీ నిరాకరించిన ప్రభుత్వ ఉత్తర్వులే అందుకు నిదర్శనమన్నారు. సోమవారం చిలకలూరిపేట పసుమర్రు 15వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తెలుగుదేశంలో చేరారు. కౌన్సిలర్ జాలాది సుబ్బారావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీలో చేరారు.

మాది పేదల జెండా: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు : తమది పేదల జెండా అని, సంక్షేమం, అభివృద్ధి తమ అజెండా అని మంత్రి, వైసీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక శ్యామలానగర్‌లోని మంత్రి విడదల రజిని నివాసానికి సోమవారం వందలాది మంది టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ మంత్రి విడదల రజిని పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని తెలిపారు. అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం.. రెండూ అందించగలిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే అని చెప్పారు. జనసేన పార్టీకి చెందిన బీమా శ్రీనివాసరావు అనే నాయకుడు 10 కుటుంబాలతో కలిసి వైసీపీలో మంత్రి ఏటీ అగ్రహారంలో ప్రచారం కోసం వెళ్లిన సమయంలో ఈ చేరికలు జరిగాయి. సుబ్బారెడ్డి నగర్, నల్లగుంట నుంచి వడ్డెరలు, రాజులు కుటుంబాలకు చెందిన 70 మంది మంత్రి నివాసంలో వైసీపీలో చేరారు. 20వ డివిజన్ నుంచి 20వ డివిజన్ నల్లచెరువు నుంచి ఆ డివిజన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు. అదేవిధంగా 46, 43వ డివిజన్ నుంచి మహిళలు పెద్దఎత్తున చేరారు. ఆయా కార్యక్రమాల్లో పలు డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి, అరాచక పాలనపై యుద్ధం: కన్నా

విశాలాంధ్ర-దుర్గి : రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచక పాలనపై రానున్న ఎన్నికలు యుద్ధం లాంటివని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలో సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల కాపు ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా బ్రహ్మారెడ్డి, నర్సరావుపేట పార్లమెంటు అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవ రాయలు సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్నారని, వారిద్దరిని ఆశీర్వదించాలని చెప్పడానికే దుర్గికి వచ్చినట్లు తెలిపారు. మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన, రౌడీయిజం సాగుతుందని అన్నారు. మాచర్లను అభివృద్ధి చేస్తానని పిన్నెల్లిని 4సార్లు గెలిపిస్తే, అభివృద్ధి ఏమో గాని ప్రజలకు నీళ్లు ఇవ్వలేని దుస్థితి దాపరించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమిని గెలిపించాలని కోరారు. జనసేన జిల్లా కార్యదర్శి పులిహరి, రామాంజనేయులు, తోటకూర శ్రీను, జానికీ రామయ్య, యేచూరి సాయి శంకర్, జక్కా కొండలు, మేకల రామారావు, మేకల దాసు, నారయ్య, వెలిదండి శ్రీను, సింగు నాగేశ్వరరావు, లింగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కలలు ఉన్నతంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం స్థానిక రామన్నపేటలో ఉన్న జనచైతన్య వేదిక సమావేశ మందిరం నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గుంటూరుకు చెందిన వావిలాల గోపాలకృష్ణయ్య, కాసరనేని సదాశివరావు లాంటి ప్రముఖుల సేవలను ఆయన కొనియాడారు. విశిష్ట అతిథి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు జీవితం పట్ల వారు కనే కలలు ఉన్నతంగా ఉండాలని సూచించారు. ప్రముఖ మానసిక వికాస నిపుణులు డాక్టర్ నూతలపాటి అరవింద్ మాట్లాడుతూ నేటి యువతరం మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను ప్రమాదంలో నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి స్వచ్ఛమైన తాగునీటి సరఫరా అవసరాన్ని తెలియజేశారు. తొలుత యోగా ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న అన్నవరపు రాకేష్‌ను ఘనంగా సత్కరించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, కొరిటాల ఇందిర శేషగిరిరావు ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో పాటు మొత్తం రూ.51 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సెక్రటరి వర్రె సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ టీవీ సాయిరాం, డైరెక్టర్ బివిఎన్ మిత్ర, సీహెచ్ రామబ్రహ్మం, లక్ష్మీ సామ్రాజ్యం, శివాజీ, కె.సత్యనారాయణ, ఎన్.సాంబశివరావు, టి.ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

యువత భవిష్యత్‌కు బాబు గ్యారెంటీ: గల్లా మాధవి

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్ష రాజకీయాలు, వేధింపులు తప్ప ఈ రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. జగన్ రెడ్డిని గద్దెదించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటేనే యువత భవిష్యత్‌కు గ్యారెంటీ దొరుకుతుందని చెప్పారు. పశ్చిమంలోని 37వ డివిజన్ రామన్నపేట, కొరిటెపాడు, 43వ వార్డులో కళ్యాణి రోడ్, విద్యానగర్ 0వ లైన్, 19వ డివిజన్ నల్లచెరువులో గల్లా మాధవి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ రాష్ట్రం బాగుపడాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబు నాయుడు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయాలని అన్నారు. కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, ముత్తినేని రాజేష్, రాళ్లబండి రామరాజు, లాల్ వజీర్, ఆర్వీ నారాయణ, మానం రవీంద్ర వెంకటరమణ, బీజేపీ తిరుపతిరావు, అలవల అంజిరెడ్డి, జనసేన నారదాసు రామ చంద్రప్రసాద్, ఇమ్మడి నవీన్ పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు: గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 39వ వార్డు తుఫాన్ నగర్‌కు చెందిన టీడీపీ 26వ బూత్ ఇంచార్జి రావినూతల ప్రభుదాస్ ఆధ్వర్యంలో 60 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ నాయకులు గల్లా రామచంద్రరావు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వల్లంశెట్టి వీరయ్య, కొల్లి అనిల్, గార్డెన్స్ శ్రీకాంత్, వల్లంశెట్టి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేన విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలోని 13వ వార్డులో సోమవారం జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి పార్టీల అభ్యర్థి నాదెండ్లమనోహర్‌ను గెలిపించాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. పార్టీ కరపత్రాలను ఇంటింటికి పంచారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ సతీమణి నాదెండ్ల మనోహరం మాట్లాడుతూ ప్రజలు వాస్తవాలను గ్రహించి ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరిగి తమ పార్టీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను గెలిపించాల్సిన అవసరాన్ని వివరించారు. 30వ తేదీన జరిగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్‌షోను ప్రజలు జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

మేడే ఘనంగా నిర్వహించండి

విశాలాంధ్ర-తెనాలి : శ్రమజీవుల పండుగ మేడేని తెనాలి నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ తెనాలి అధ్యక్షులు గురుబ్రహ్మం పిలుపునిచ్చారు. సోమవారం గంగానమ్మపేటలో జరిగిన కమీషన్ మర్చంట్ ముఠా కార్మికుల సంఘం సమావేశానికి సంఘం నాయకులు కోటిరెడ్డి అధ్యక్షత వహించారు. గురుబ్రహ్మం మాట్లాడుతూ శ్రీకాకుళం నగరంలో 8గంటల పని విధానం కోసం జరిగిన పోరాటాలలో నేలకు ఒరిగిన శ్రమజీవుల రక్తంతో ఎర్రజండా ఆవిర్భవించిందని చెప్పారు. నేటివరకు కార్మిక వర్గం హక్కుల కోసం నిరంతరం ఏఐటీయూసీ ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని చెప్పారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తల కోసం వాటిని తుంగలో తొక్కి కార్మిక వర్గాన్ని నాశనం చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి శ్రామిక వర్గ చైతన్యం కలిగిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మే 1వ తేదీన పట్టణంలో ఏఐటీయూసీ పతాకాలను వాడవాడలా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, బొల్లిముంత కృష్ణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీశ్రేణుల ప్రచారం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో సోమవారం వైసీపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా జరిగింది. తెనాలి మారీస్‌పేట 21వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సోదరుల ఇంటింటికి వెళ్ళి వైఎస్సార్ సిపి అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాలను పంచారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నిరంగాల్లో అభివృద్ధిపథంగా తీర్చిదిద్దారని మర్చిపోకూడదన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కన్నాకు జై కొట్టిన బొర్రా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: స్వతంత్ర అభ్యర్థిగా జనసేన మాజీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు తన నామ పత్రాన్ని సోమవారం ఉపసంహరించుకున్నారు. గురజాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సత్తెనపల్లి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో సోమవారం జరిగిన చర్చలు విజయవంతం అయ్యాయి. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న దుర్మార్గ పాలనను అంతం చేయడానికి అందరం సమిష్టిగా కృషి చేయవలసిన సమయం ఆసన్నమైనదన్నారు స్థానిక నాయకులు బొర్రా అప్పారావుకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు నాయుడుతో మాట్లాడి సముచిత స్థానాన్ని ఇస్తామన్నారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నామినేషన్ ఉపసంహరించుకొని తనకు సంఘీభావం తెలిపిన బొర్రా అప్పారావుకు కృతజ్ఞతలు తెలిపారు. బొర్రా అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన అంతానికి తామంతా కలిసి పని చేస్తామన్నారు.

కూటమి ఓటమి ఖాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పొత్తుల కూటమిని కూడగట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు అధికార దాహంతో ఎన్నికల ప్రచారంలో చేస్తున్న బూటకపు మాటలతోనే ఓటమి పాలు ఖాయమని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. పట్టణంలోని 20వ వార్డులో పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పర్యటించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో వార్డునందు జరిగిన అభివృద్ధి, ప్రజలకు వ్యక్తిగతంగా లభించిన సంక్షేమ పథకాలను వివరించారు.

కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ షేక్ రఫాని, పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మాజీ అధ్యక్షులు ఏపీఎం సుభాని, ఏఎంసీ మాజీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మైనార్టీ నాయకులు షేక్ బషీర్‌మేస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

కామ్రేడ్ నవీన్‌కు నివాళి

విశాలాంధ్ర-గుంటూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) నగర మాజీ అధ్యక్షులు కామ్రేడ్ నవీన్ 3వ వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం మల్లయ్యలింగంభవన్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి రావుల అంజిబాబు, నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల రాంప్రసాద్, మంగా శ్రీనివాస్, సీపీఐ కార్యాలయ కార్యదర్శి రమణ, ఇన్సాఫ్ నాయకులు షేక్ అమీర్ వలి తదితరులు నివాళులర్పించారు.

కాంగ్రెస్ హయాంలోనే ఆటోనగర్ అభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆటోనగర్ అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా సోమవారం ఆయన ఆటోనగర్‌లో పర్యటిం చారు. అక్కడ ప్రతి వ్యక్తిని ఆప్యాయంగా పలకరించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు అవసరాన్ని వారికి వివరించారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను దాదాపు రూ.23 కోట్ల వ్యయంతో ఆటోనగర్‌లో తాగునీటి పనులు, అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేశానని చెప్పారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా ఆటోనగర్ అభివృద్ధిని విస్మరించి వ్యాపారాభివృద్ధిపై దృష్టి పెట్టారని విమర్శించారు. దీనిపై తక్షణమే ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు హస్తం గుర్తుపై, పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌కు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

తెనాలిలో చంద్రబాబు సభకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-తెనాలి: మార్కెట్ ఏరియాలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చంద్రబాబు నాయుడు సభా ప్రాంగణాన్ని సోమవారం నాదెండ్లమనోహర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. సభ ఏర్పాట్ల గురించి చర్చించుకొని అక్కడ ప్రజల రాకకు ప్రదేశాలను ఏర్పాటు ఎలా చేయాలో నిర్ణయించారు.

మెల్లెంపూడిలో సీపీఐ, సీపీఎం నాయకుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీని, దాని కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన నిరంకుశ వైఖరి అలంబిస్తున్న వైసీపీని రానున్న సార్వత్రిక ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. సోమవారం ఎంటీఎంసీ పరిధిలోని మెల్లెంపూడి గ్రామంలో ఇండియా బ్లాక్ కూటమి అభ్యర్థి జొన్న శివశంకరరావు, సీపీఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ, సీపీఎం శ్రేణులు రోడ్ షో నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులలో సీపీఐ, సీపీఎం అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ వామపక్ష పార్టీల కార్యకర్తలు కరపత్రాలు పంపిణీ చేశారు. దళితవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీపీఎం మంగళగిరి శాసనసభ అభ్యర్థి జొన్న శివశంకరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ దేశాన్ని అధోగతి పాలు చేసిన నరేంద్ర మోదీని గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌కు కంకి, కొడవలి గుర్తుపైన, మంగళగిరి శాసన సభ సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకరరావుకు సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జొన్న శివశంకరరావు మాట్లాడుతూ దేశం నేడు ప్రమాదంలో ఉందన్నారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ, హిందూ, ముస్లిం ఘర్షణలు పెట్టేందుకు బీజేపీ పూనుకుందని మండిపడ్డారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నమ్మబలికిన నరేంద్ర మోదీ దేశాన్ని అప్పుల ఊబిలో ముంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సీపీఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, తాడేపల్లి మండల ఏరియా కార్యదర్శి ముసునూర్ సుహాస్, తాడేపల్లి పట్టణ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, నరసింహ రావు, సీపీఎం నాయకురాలు వంకాయలపాటి శివనాగరాణి, బి.ముత్యాలరావు, పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, మెల్లెంపూడి గ్రామ శాఖ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, కంచర్ల జేమ్స్, కురగంటి ప్రభాకర్, ఆరుమళ్ళ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ అభ్యర్థి జంగాలను గెలిపిద్దాం

విశాలాంధ్ర-తెనాలి : ఇండియా కూటమి బలపరచిన గుంటూరు పార్లమెంటు అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని కొల్లిపర మండల సీపీఐ కార్యదర్శి తుంగా బాలస్వామి విజ్ఞప్తి చేశారు. కొల్లిపర మండలం దావులూరుపాలెంలో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఎర్రజెండాల రాకను చూసి ఆనందాన్ని వ్యక్తపరచి స్వాగతం పలికారు. బాలస్వామి మాట్లాడుతూ బీజేపిని, దానికి అంటకాగే తెలుగుదేశం, జనసేన పార్టీలను, పరోక్షంగా మద్దతిచ్చే వైసిపి అభ్యర్థులను ఓడించాలన్నారు. మోదీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన బిజెపి దేశంలోని ఆర్థిక పారిశ్రామిక రాజకీయ సామాజిక రంగాల అస్తిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చిందని విమర్శించారు. బిజెపితో తీవ్రప్రమాదం ఉందని ప్రజలు గుర్తించాలన్నారు. రాజకీయ లబ్ధికోసం బిజెపి, కూటమి చెప్పే మాయమాటలు నమ్మవద్దు అన్నారు. మహిళలపై, ముస్లిం, క్రైస్తవులపై మారణకాండను మర్చిపోలేమన్నారు. ప్రతిఒక్కరూ ఆలోచించి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అజయ్‌కుమార్‌కు కంకి-కొడవలి గుర్తుపై ఓటు ముద్రవేసి గెలిపించాల న్నారు. సభలో కోటేశ్వరరావు, జోసఫ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో అజయ్ కుమార్ గెలుపుకోసం కరపత్రాలను ప్రజల కోసం అందజేశారు.

కామ్రేడ్ పాపిరెడ్డి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గంపలగూడెం: సత్యాలపాడు గ్రామ సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ శీలం పాపిరెడ్డి(75) పార్టీకి చేసిన సేవలు మరువలేనివని జిల్లా సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య అన్నారు. పాపిరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాపిరెడ్డి సుదీర్ఘకాలం కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా కొనసాగుతూ సత్యాల పాడు గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో వాగు పోరంబోకు భూమిని ఆక్రమించి ఆ భూమి అక్కడ ఉన్న పేదలకు దక్కేవరకు పోరాడి పంచిపెట్టిన ఘనత పాపిరెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. తిరువూరు నియోజకవర్గంలో పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమం పూర్తయ్యే వరకు ఉండి జయప్రదం చేసే వారని, నారికంపాడు అటవీ భూమి ఆక్రమణలో పాపిరెడ్డి పాల్గొన్నారని ఆయన లేని లోటు పార్టీకి తీర్చలేనిదన్నారు. పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ముందుగా కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్‌తో కలిసి పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె.నాగులు మీరా. సత్యాలపాడు శాఖ సీపీఐ కార్యదర్శి కపిలవాయి. కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-గన్నవరం: ఇండియా కూటమి బలపర్చిన గన్నవరం నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ సీపీఎం కార్యకర్తలు గన్నవరం సొసైటీ పేటలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ మోదీ విధానాలు దేశాన్ని మత కల్లోలం సృష్టిస్తాయన్నారు. దేశంలోని పేద ప్రజల నోట్లో మట్టి కొట్టి కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారని విమర్శించారు. బిజెపి దాన్ని మిత్రపక్షాని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సభ్యులు అనుమోలు వెంకటేశ్వరరావు, గుండుమేడ ఉదయ్ భాస్కర్, సర్దార్, సీపీఐ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, కటవరపు విజయరావు, చాంగంటిపాటి భవాని ప్రసాద్, నూతక్కి మోహనరావు, చాంగంటిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-దుర్గి : వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో జీఎల్ఎన్ గుప్తా సోమవారం తెలిపారు. మండల పరిధిలోని శ్యామరాజుపురం 2, దుర్గి-2లో ఒకరు రాజీనామా పత్రాలు సమర్పించినట్లు తెలిపారు.

అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: నామినేషన్ల ఉపసంహరణ పూర్తి అయిందని, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి శివ శంకర్ లోతేటి తెలిపారు. సోమవారం ఎన్నికల పరిశీలకులు సుమీత్ కుమార్, జార్జ్ జోసెఫ్, గౌతామన్, భురే సర్వేశర నరేద్ర =, శ్రీహరి ప్రతాప్ షాహీ, పోలీస్ పరిశీలకులు అజిత్ సింగ్ సమక్షములో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. రాజకీయ పార్టీలు వారి పోలింగ్ ఏజెంట్లను నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఎ రెండు పార్టీలు ఒకే సారి ఒకే ప్రాంతములో ప్రచారం నిర్వహించేలా ఉండకూడదన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ క్రిమినల్ కేసులు ఉన్నవారిని పోలింగ్ ఏజెంట్లుగా ఉంచరాదని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో అవసరమైన పోలీస్ సిబ్బందిని, పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా పంచాయతి అధికారి భాస్కర రెడ్డి, యన్.ఐ.సి అధికారి జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఓటు స్లిపులు పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో ఓటు స్లిపులు పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నట్లు తహశీల్దార్, మండల సహాయ ఓటర్ల నమోదు అధికారి జి.రజని కుమారి తెలిపారు. దీనిలో భాగంగా బూత్ లెవల్ అధికారులు సోమవారం ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్లిపులు పంపిణీ చేస్తూ, మే 13వ తేదీ ఓటు వేసే వరకు స్లిపులు భద్రపర్చుకోవాలని చెప్పారు. మే 3వ తేదీ కల్లా నూరుశాతం స్లిపులు పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని ఆమె బీఎల్వోలను ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు మేరకు ముందస్తుగా ఓటు స్లిపులు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీచేశారు.